
# అదిగో... స్వర్ణయుగం

-నల్లబాటి రాఘవేంద్రరావు



"హలో... కృష్ణమూర్తా... నేనురా... మీ నాన్నని. నీకో విషయం చెప్పాలి. మీ తాతయగారు ఈరోజు ఉదయం... కాలం... చే...సే...సారు."

చాలా బాధగా ఉందిరా. ఇక్కడ మీరెవరూ లేక నాకు ఏమీ తోచటం లేదు. భయంగా ఉంది. నువ్వూ, తమ్ముడూ... కోడళ్ళూ, పిల్లలూ... త్వరగా వచ్చేయండి... కృష్ణమూర్తీ..."

"నాన్నా నేనే మాట్లాడేది. నువ్వు ఏడ్చి చెపుతుంటే నాకూ నోట్లోంచి మాట రావటంలేదు నాన్నా..."

"ఆ.. .ఒరేయ్, కృష్ణమూర్తీ... మీ చెల్లెళ్ళిద్దరికీ, బావలకీ నువ్వు ఫోన్ చెయ్యి. నాకు చేతులు వణుకుతున్నాయిరా. వాళ్ళని సిద్ధంగా ఉండమని టాక్సీలమీద వస్తూ దార్లో వాళ్ళను కలుపుకొని అందరూ ఒకేసారి సాయంత్రం నాలుగుగంటల లోపు వచ్చేయండిరా. మీ గురించి తాతగారు ఎదురుచూస్తూ ఉంటారు. ఆ... నిజం" హరిహర మహదేవయ్య మూలుగుతూ తండ్రి ప్రక్కగా కూర్చున్నాడు.

సాయంత్రం...

మళ్ళీ ఫోన్ చేసిన హరిహర మహదేవయ్య అవతలి నుండి మాట్లాడిన మాటలు విని కుంచించుకుపోయాడు. చిన్నపిల్లాడిలా ఏడ్చాడు. అది చూసి... జీవంలేని అతని తండ్రి... 'నా గతి ఇంతేనేమో!' అన్నట్టు... పెదాలు వంకర తిరిగి కనురెప్పలు కొద్దిగా విచ్చుకున్నట్టు... 'జాలిగా చూస్తున్నాడు'... అన్నట్టు ఉన్నాడు.

రెండో కొడుకు తన భార్యకు జ్వరంగా ఉందన్నాడు. పెద్ద కూతురు కొడిక్కీ, రెండో కూతురు కొడుక్కీ మొదటి పుట్టినరోజు పండుగలు ఈరోజే. గ్రేండ్ ఏర్పాట్లు జరుపుకుంటున్నారట! ఈ పరిస్థితిలో వాళ్ళు రాలేరట. అందరినీ తీసుకొని కృష్ణమూర్తి ఉదయాన్నే వస్తాడట...! ఇదీ విషయం!

"నేను నిస్సహాయుడిని, ప్రాణంపోయాక కూడా నీకన్యాయం చేస్తున్నాను. నీ మనవలందరూ రేపు వస్తారట. నువ్వు ఇష్టపడే వాళ్ళందరినీ చివరి చూపు లేకుండా నేను చేయలేను నాన్నా... నన్ను క్షమించవా." తండ్రి పాదాలపై పడి రోధించాడు హరిహర మహదేవయ్య. అక్కడున్న కొందరు అతడిని ఓదార్చారు. చుట్టుపక్కల అందరూ... హితులు, స్నేహితులు... 'శవాన్ని రేపు తీసుకెళ్ళండి... ఫర్వాలేదు...' అని సపోర్టిచ్చారు. శవం పాడవ్వకుండా తగిన ఏర్పాట్లూచేసారు.

> **నేను నిస్సహాయుడిని, ప్రాణంపోయాక కూడా నీకన్యాయం చేస్తున్నాను. నీ మనవలందరూ రేపు వస్తారట. నువ్వు ఇష్టపడే వాళ్ళందరినీ చివరి చూపు లేకుండా నేను చేయలేను నాన్నా... నన్ను క్షమించవా.**

తెల్లవారింది...

మళ్ళీ ఫోన్ చేసాడు హరిహర మహదేవయ్య. కృష్ణమూర్తి రిసీవర్ అందుకున్నాడు.

నాన్నా... ఇంకా... తాతయ్యని...

"తీసుకెళ్ళలేదురా. మీ గురించే తాతయ్య ఎదురు చూస్తున్నాడు... చుక్కలన్ని కళ్ళతో..."

"అరె...నిన్ననే అంత్యక్రియలు పూర్తయిపోతాయని మేమంతా అనుకున్నామే. మేం అందరం స్నానాలు కూడా చేసేసాం. నాన్నా, నువ్వేమనుకోవద్దు... మా స్థానంలో ఉండి ఆలోచించు... ఇప్పుడు ప్రయాణమై వచ్చినా సాయంత్రానికి కాని రాలేం. ఎలాగూ గాల్లో కలసిపోయిన ప్రాణం తిరిగి రాలేదుగా. పెద్ద వయసు... 80 ఏళ్ళు బ్రతికేడు. అదే మనందరం ఆనందించతగిన విషయం. సారీ నాన్నా, పిల్లలతో ఎవరిమటుకు రాగలరు చెప్పు. అందరూ అదే మాట చెప్పమన్నారు. ఎలాగోలా వద్దామన్నా... ఎండలు గట్టిగా ఉన్నాయి..., పిల్లలకేమో పరీక్షలు!! మీ చిన్నకోడలుకి గుండె నీరసం... అంచేత... పెద్ద కార్యక్రమానికి తప్పకుండా వస్తాం!"

రిసీవర్ ఒక ప్రక్కకు పడిపోయింది. హరిహర మహదేవయ్య రక్తప్రసరణ ఆగిపోయిన వాడిలా మరోప్రక్కకి ఒరిగిపోయాడు.

4 నెలల తర్వాత...

పాత కాలంనాటి మెట్ల పడక కుర్చీలో కూర్చొని బాధగా... ఆలోచిస్తున్నాడు హరిహర మహదేవయ్య. బైట రెండు టాటా సుమోలు ఆగిన అలజడి. ఇంట్లోకి తన కొడుకులు, కూతుళ్ళు... కోడళ్ళు, అల్లుళ్ళు... వస్తున్నా హరిహర మహదేవయ్య చలించలేకపోయాడు.

వచ్చిన వాళ్ళు మాటవరసకు అన్నట్లు పలకరించారు. తామంతా తాతగారి అంత్యక్రియలకు రాలేకపోయామని... కనీసం పెద్ద కార్యక్రమానికి కూడా రావటం కుదరలేకపోయిందని చింతించినట్లు చెప్పారు. హరిహర మహదేవయ్యలో ఇంకా చలనంరాలేదు. అతని కళ్ళవెంబడి బాధా జల ధార కారుతుంది. ఆయన ముఖం చూడలేకపోతున్నారు... వచ్చిన వాళ్ళు... కాస్సేపు మౌనం...!

ధైర్యంచేసి పెద్దల్లుడు మొదలుపెట్టాడు.

"మామయగారూ, ఇక మిగిలిన 'అసలు విషయాలు' మాకు వివరంగా చెప్పేస్తే బాగుంటుంది. మాకు ప్రతిసారీ రావడానికి తీరిక వుండదు. అంటే... ఎలా చెప్పాలో అర్థంకావటంలేదు... అదే తాతయ్యగారు ఇన్నాళ్ళూ ఉన్న ఆ ఇల్లు 8 లక్షలు చేస్తుందిగా. దాన్ని మీ నలుగురు సంతానానికి పంచేస్తే... అంటే... మీరుండే ఈ పెద్దిల్లు కూడా అంతే విలువ చేస్తుందీ... దీని గురించి మేం ఏమీ మాట్లాడం. ఈరోజే అని కాదు... 'సరే' అంటే మరో నెలలో వస్తాం... ఇది నా మాట... కాదు. మీ అమ్మాయిలు, అబ్బాయిల మూకుమ్మడి అభిప్రాయం..." భయపడుతూనే చెప్పాడు.

హరిహర మహదేవయ్య పెద్దకొడుకు వైపు చూసాడు.

"అవును... బావ చెప్పినట్లు చేసేస్తే ఏ గొడవా ఉండదు. మాకూ 90 సమస్యలుంటాయిగా" అన్నాడు బెదురుగా కృష్ణమూర్తి.

"ఆ ఇల్లు పెద బావగారు తీసేసుకొని మా నలుగురికీ చెరో 2 లక్షలు ఇచ్చేస్తారట... ఎలాగూ ఆయనకు ఎస్టేట్స్ వ్యాపారం ఉందిగా. సమస్య సింపుల్‌గా క్లియర్ అయిపోతుంది." రెండో కొడుకు నేలవైపు చూస్తూ నసిగాడు. వచ్చిన కూతుళ్ళు కూడా ఆ ఇల్లు గురించి డిమాండుగానే మాట్లాడారు.

హరిహర మహదేవయ్య వంట పనిచేసే రత్తయ్య వైపు చూసారు. రత్తయ్య... సైగతో ఆ వచ్చిన వాళ్ళను బైటకు తీసుకెళ్ళి... ఆ ఊరి పెద్ద అబ్బాయి కాపుగారి దగ్గరకు పంపించాడు.

అబ్బాయి కాపుగారు ఆ నలుగురికీ కొన్ని కాగితాలు తీసి చూపించారు.

"నన్నూ... ఊరి పెద్దలు నలుగురినీ, మన ఊరి లాయరు బద్రిరాజుగార్ని మధ్యవర్తులుగా పెట్టి మీ తాత రాసిన వీలునామా... చూడండి!"

"మీ తాతగారు ఆయన అంత్యక్రియలలో మనస్ఫూర్తిగా పాల్గొన్న నలుగురిని ఎంపిక చేసి వాళ్ళకు తన ఆర్జితమైన ఇంటిపై హక్కులు

చెందేలా చేయాలని ఊరి పెద్దలకు అధికారం ఇస్తూ రాసారు!" ఇందులో మీ తండ్రిగార్కి హక్కు సంక్రమించే అవకాశం ఇవ్వలేదు. ఆ వీలునామా ప్రకారం ఆరోజు మీరు నలుగురూ మనవల రూపంగా వచ్చి ఆ చివరి కార్యక్రమాలలో పాల్గొంటే ఆ హక్కు మీకే దక్కుండేది. కాని మీరెవరూ రాలేదు. ఆనాటి కార్యక్రమాలు మొదటినుండి చివరి వరకు అత్యంత అభిమానంతో, ప్రేమతో, శ్రద్ధతో పూర్తిచేసిన మరో నలుగురిని ఊరి పెద్దలందరూ ఎంపిక చేసి మీ తాతగారి చిట్టచివరి ఆశ, కోరిక తీరటంకోసం వాళ్ళకే ఆ ఇంటిపై హక్కు కల్పించాం!

"ఎవరు వాళ్ళు...?"

"మీరు పుట్టడానికి ముందునుండీ మీ వంట పని చేసే రత్తయ్య! పాలు పోసే పైడిరాజు!! బట్టలు ఉతికే సత్యం!!! మీ అందర్నీ రిక్షా తొక్కే రాములు!! !! వాళ్ళు నలుగురూ మీ తాతగారింటికి హక్కుదారులై... కాపురాలు చేసుకుంటున్నారు... మీరు చూడలేదా?

"ఇది అన్యాయం, మోసం... మా నాన్నే ఈ కుట్ర పన్నాడు. మేం కోర్టుకు వెళతాం..." అరిచారు అందరూ.

"వీలునామా అంటే సుప్రీంకోర్టు తీర్పు లాంటిది. మీరంతా అనుభవం లేని పిల్లలు. మీది వృధాప్రయాస అవుతుంది..." అనునయంగా చెప్పారు అబ్బాయి కాపుగారు.

"తమ్ముడూ, అబ్బాయి కాపుగారితో వాదనెందుకు?! ఈ దుర్మార్గం చేసింది నాన్న! 8 లక్షల ఆస్తి పరాయిపాలు చేయడానికి ఆయన మనసెలా అంగీకరించింది. ఇలాంటి తండ్రికి బిడ్డలుగా పుట్టడం మనందరం చేసుకున్న మహాపాపం!" కృష్ణమూర్తి రుస రుసలాడుతూ అన్నాడు.

"కృష్ణమూర్తీ, నిజం ఏ విషయమూ మీ నాన్నకు తెలియదు. ఈ వీలునామా సంవత్సరంముందే మీ తాతయగారు రాయించారు. మొన్నటి వరకు ఈ విషయం, మేం చెప్పేవరకు... మీ నాన్నగార్కి కూడా తెలియదు. మీ తాతయగారు పోయిన దగ్గర్నుండీ ఇంచుమించు మీ నాన్నగారు మౌనంగానే ఉన్నారు. హరిహర మహదేవయ్య నా బాల్య స్నేహితుడు... ఆ హరిహరాదులైనా తప్పులెప్పుడైనా చేసేవారేమో గాని... మీ నాన్న తప్పుడు మనిషి కాదు"-

"మేం నమ్మం. నాన్న మూర్ఖుడు. 'కన్నబిడ్డలు'... అంటే అర్ధం తెలియని కసాయి మనిషి. చిఛీ మాకందరికీ జీవితంలో ఆయన ముఖం చూడాలనిపించటం లేదు. ఇలాంటి తండ్రి ఏ కొడుక్కీ ఉండకూడదు!" ఆ వచ్చిన వాళ్ళందరూ హరిహర మహదేవయ్యను నోటికొచ్చినట్టు ఆడిపోసుకుంటున్నారు.

"అబ్బాయి కాపుగారూ... ..."

సింహం గర్జించినట్లనిపించిందందరికీ... సింహద్వారం దగ్గర శబ్దం!

అందరి దృష్టీ సింహద్వారం దగ్గరకెళ్ళింది!

"వచ్చిందీ... హరిహరమహదేవయ్య... తుచ్ఛులు, హీనులు, అల్పులు అయిన వాళ్ళకి చెప్పండి... నేనుండే ఆ రెండో భవనం కూడా నాకు నచ్చిన ఆ నలుగురికే రాసేస్తాను. ఈరోజే ఏర్పాట్లు పూర్తిచెయ్యండి. అన్నం తినే వాళ్ళయితే పది నిమిషాల్లో... వచ్చిన వాళ్ళందరినీ ఈ ఊరి పొలిమేరలు దాటి పొమ్మనండి. అపవిత్రమైన ఊరిని పంచామృతాలతో శుద్ధిచేసుకోవాలి మనం..."

అంతే... వాళ్ళందరూ భయపడి కంగారుగా టాటాసుమోలు ఎక్కి వెళ్ళిపోయారు వేగంగా. అబ్బాయి కాపుగారు ఆశ్చర్యపోయారు...! కొంచెం భయపడ్డారు కూడా... ఎప్పుడూ చూడని హరిహర మహదేవయ్య భీకర రూపానికి!!

★ ★ ★

శివాలయంలో అభిషేకాలు పూర్తిచేసుకొని ప్రజలు ప్రసాదాలతో ఇంటి ముఖంపట్టారు. విశాలమైన ఆ గుడి బైట దూరంగా పెద్ద రావిచెట్టు... చుట్టూ చల్లని వాతావరణం. ఆ రావి చెట్టు క్రింద పూర్వీకులు కట్టించిన అతి పెద్ద రాతి దిమ్మలు... అందంగా పేర్చబడి ఉన్నాయి. వాట్లపై ఆసీనులై ఉన్నారు... హరిహర మహదేవయ్య- అబ్బాయి కాపుగారు. గుడిలోనుండి జేగంటల శబ్దం మృదువుగా వినబడుతూ... ఆ ప్రదేశానికి పవిత్రత చేకూరుస్తుంది.

"హరిహర మహదేవయ్యా, నీ సంతానం విషయంలో చిన్న సమస్యకి ఇంత పెద్దశిక్ష తగదేమో అనిపిస్తుంది..." చాలా ప్రశాంతంగా అన్నారు అబ్బాయి కాపుగారు.



"హరిహర మహదేవయ్యా, నీ పిల్లలందరినీ నువ్వూ నీ భార్య 25 ఏళ్ళు ప్రేమగా బంగారపు గిన్నెలో పంచభక్ష్య పరమాన్నాలు కలిపి తినిపించి పెంచినట్లు పెంచారు. ఆ ప్రేమ ఒక్కసారే ఎలా చంపుకోగలిగావయ్యా... అదీ నా బాధ."

"ఇది చిన్న సమస్య కానేకాదు. మీకు పిల్లలు లేరు కనుక నా బాధ మీకు అర్థంకాదు అబ్బాయి కాపుగారూ, పనికి రాని వాళ్ళతో మాట్లాడితేనే వాళ్ళ కాలం హరించుకుపోతుంది. నిమిషం నిమిషం డబ్బు రాసుల్లా పోగడిపోతుండాలి వాళ్ళకి. దండగ విషయాన్ని తప్పించుకుంటారు. దండిగా డబ్బు వచ్చే విషయమైతే పరుగెట్టి వెళ్తారు... కుక్కల్లా! వీళ్ళ దృష్టిలో రక్తసంబంధాలు సమాధి కాబడతాయి! తల్లీ తండ్రీ- తాతా మామ్మా... మరబొమ్మలు! తోలుబొమ్మలు!!"

"ఈనాటి తరం చాల మంది ఇంతే... నీవు ఈ వయసులో ప్రశాంతంగా ఉండాలి. ఎంతయినా వాళ్ళు నీకు పిల్లలేగా..."

"అబ్బాయి కాపుగారూ,... వాళ్ళు బంధాలు, అనుబంధాలు... అనురాగ ఆదరణ... అభిమానం ఆప్యాయతలతో వ్యాపారం చేస్తున్నారు. నేనూ 'వ్యాపారం' మొదలెడతాను. ఎవరు ఎక్కువ లాభపడతారో మీరే గ్రహిస్తారు! మీరే చూస్తారు! నా నిర్ణయాలు నావి! ఎక్కువగా మాట్లాడితే బాల్య స్నేహితుడుగాకాక ఊరి పెద్దగా క్షమించండి."

"హరిహర మహదేవయ్యా, నీ పిల్లలందరినీ నువ్వూ నీ భార్య 25 ఏళ్ళు ప్రేమగా బంగారపు గిన్నెలో పంచభక్ష్య పరమాన్నాలు కలిపి తినిపించి పెంచినట్లు పెంచారు. ఆ ప్రేమ ఒక్కసారే ఎలా చంపుకోగలిగావయ్యా... అదీ నా బాధ."

"పిల్లలను పెద్దవాళ్ళు ప్రేమగా ఎందుకు పెంచుతారో తెలుసా అబ్బాయి కాపుగారూ... అది వాళ్ళ బాధ్యతే... కాని... ఇంకో స్వార్థం దాగి ఉంటుందండీ-- అదే తాము వృద్ధులమయ్యేక ఈ పిల్లలు తమని హాయిగా నెత్తిమీద పెట్టుకొని చూస్తారని... ఈ పిల్లలకు గోరుముద్దలు ఎందుకు తినిపిస్తారో తెలుసా... తమకు గుటక పడని వయసులో అన్నం ముద్దలను గోరంత చేసి తినిపిస్తారని...- వీపు మీద కూర్చోపెట్టుకొని గుర్రం ఆట ఎందుకు ఆడిస్తారో తెలుసా... తమ కాలూ చెయ్యీ పడిపోయినపుడు భుజాలపై ఎత్తుకొని పెంచుతారని...- డబ్బు లేని వాళ్ళు కూడా బిడ్డలను పెంచి ప్రయోజకులుగా ఎందుకు తీర్చిదిద్దుతారో తెలుసా... ఆ ప్రయోజకత్వంతో ఆఖరున తాము చచ్చిపోతే తమ శవాన్ని కళ్ళలో పెట్టుకొని చూస్తారనీ... ఉబ్బిపోయి, కుళ్ళి, పురుగులుపట్టే లోపున ఈ 'కన్న' 'వాళ్ళు' మరో పది మందిని పోగుచేసి పెద్ద సంబరంలా తమ అంత్యక్రియలు పూర్తిచేస్తారని!! అది చూసిన ఊరివాళ్ళందరూ...'ఓహో... ఈ పోయినాయన ఎంత అదృష్టవంతుడూ' అని అనుకుంటారని... గాల్లో కలిసిపోయిన 'ఆత్మ' అది విని ఆనందపడి మీసాలు మెలివెయ్యాలని, జన్మధన్యం అయ్యిందని నాట్యం చెయ్యాలని... హు... అందుకోసం... అందుకోసం ప్రేమగా పెంచుతారు పిల్లలని... ఈ స్వార్థంతో!! ఆ కోరిక నెరవేరనపుడు, ఆ సమయంలో తప్పించుకునే ఈ రక్తసంబంధీకులు ఉన్నాఒకటే చచ్చినా ఒకటే!!" ఆవేశపడుతూ... ఆయాసంతో ఊగిపోతూ చెప్పాడు హరిహర మహదేవయ్య.

"మరి తాతగారిల్లు ఎలాగూ దక్కలేదు. నీ ఇల్లుకూడా నీ వాళ్ళకు దక్కకపోవటం సబబేనంటావా?"

"అబ్బాయి కాపుగారూ, ఈ హరిహర మహదేవయ్యని తక్కువగా అంచనా వేస్తున్నారు. తండ్రికి పైసా ఆస్తిలేదని తెలుసున్నపుడు వాళ్ళు తండ్రిని 'ప్రేమించగలగాలి' అదీ నిజమైన ప్రేమ! అందుకోసమే అలా చెప్పాను. నా ఆస్తి దక్కుతుంది అన్నపుడు నా సంతానం నాకోసం రావటంలో గొప్పేమీ లేదు. నాకు ఏమీలేదని తెలుసున్నా ఇప్పుడు వాళ్ళు నాకోసం వస్తే... అది అది... మాటల్లో చెప్పలేని అనుభూతి...!! చూద్దాం...

నాన్నే కావాలి అని వాళ్ళు అనుకుంటే... రాబోయే కాలంలో వాళ్ళ ప్రవర్తన సక్రమంగా ఉంటే నా ఇల్లు, మిగిలిన ఆస్తి వాళ్ళకే దక్కేలా చూసే బాధ్యత మీకు అప్పచెపుతున్నాను అబ్బాయి కాపుగారూ."

"శెభాష్! నువ్వు నాకు బాల్య స్నేహితుడివి కావటం నాకు గర్వకారణం." కండువా సరిచేసుకుంటూ క్రిందకు దిగారు అబ్బాయి కాపుగారు. అతడిని అనుసరించాడు హరిహర మహదేవయ్య.

జేగంటల శబ్దం అలా అలా హోరుగాలిలో కలసిపోతుంది.

★ ★ ★

హరిహర మహదేవయ్య రావటంతో ఆ నలుగురూ పరవశించిపోయారు.

"ఇట్టా కూకోండి, పక్క ఇల్లేగంద... కేకెడితే రెక్కలు కట్టుకొని మేమే వచ్చి వాలే వాళ్ళం కద బాబూ..."

"ఒరేయ్...మీరు నలుగురూ ఇలా నా దగ్గరగా కూర్చోండి. పెద్దాయన కాలంచేసిన దగ్గర్నుండి నిన్న సంవత్సరీకం జరిగేవరకూ... మీరందించిన సేవలకు మీకు డబ్బులు ఇవ్వలేదు కదూ. లెక్కలు వేసానురా. ఇదిగో తీసుకోండి."

"సమించండి, మీ రునం ఇప్పటికే సానా పెరిగిపోనాది. మల్లీ ఈ డబ్బు...?!"

"నాకు మీరేం ఋణపడ్డారు. మీరుంటున్న ఈ ఇల్లు ఆ పెద్దాయన ద్వారా మీకొచ్చింది. ఇందులో నేను మీకిచ్చేందేమీ లేదే. కనీసం మీ కష్టార్జితమైనా ఇవ్వకపోతే ఎలా? మీరు పెళ్ళాం బిడ్డలతో ఎలా బ్రతుకుతారు?"

"మీదయ బాబు."

"ఒరేయ్... మీరిప్పుడు నాకు రక్త సంబంధీకులయ్యారు. అవును, మా నాన్న ఆస్తి మీకొచ్చిందిగా. అంటే మా నాన్న రక్తం మీరు పంచుకున్నట్టే... ఇప్పుడు చెప్పండి కాదంటారా? నన్ను మీ యజమానిగా భావించకండిక..."

(మిగతా 12వ పేజీలో)

*(9వ పేజీ తరువాయి)*

"ఎంతమాటెంత మాటెంత మాటెంత మాట బాబూ..."

"మీరూ... మీ కుటుంబం ఆనందంగా ఉండాలి. అప్పుడే స్వర్గంలో ఆ పెద్దాయన సంతోషిస్తాడు"-

"అయ్యా, ధైర్యంగా ఓమాట సెప్పెయ్యాలనుకుంటున్నాం... ఇనుకుంటారా. ఏమీనేదు బాబూ... మీరుండే ఆ ఇల్లు కూడా మా నలుగురికీ ఇచ్చేసారని ఇక మిగిలింది ఏమీ నేదని మీ సంతానం దూరంగా ఉండారు. అలాంటిదేమీ జరగనేదని సెప్పి అల్లని తీసుకురండి బాబు. అయ్యా, బిడ్డలను అభిమానంతో సమించండయ్యా."

"నాకు వాళ్ళమీద కోపం ఏమిట్రా. నిన్న నాన్నగారి కార్యక్రమానికి కబుర్లు పెట్టినా వాళ్ళు రాలేదంటే. నా మీదే చాలా కోపం ఉంది వాళ్ళకు. వాళ్ళలో మానసిక పరిపక్వత ఇంకా రాలేదన్నమాట. ఆస్తి కాదు మన పుట్టుకకు కారణమైన నాన్న కావాలి అనుకునే ఘడియ రాదంటారా. వస్తుంది... అందుకోసం ఎన్నో సంవత్సరాలు పట్టవచ్చు. వేచి చూద్దాం. వాళ్ళందరికోసం... నా ఇంటి తలుపులే కాదు... నా మనసు తలుపులు కూడా ఎప్పుడూ తెరచుకునే ఉంటాయి."

"అయ్యా, మీరూ మీ బిడ్డలు సల్లగ ఉండటంకోసం మేముంటున్న ఈ ఇల్లు కాలీసేసి మేం ఏడకైనా పోతాం బాబూ..."

"వెళ్ళిపొండిరా, నేను కన్నవాళ్ళే కాదు... నేను నమ్ముకున్న వాళ్ళు కూడా దూరమైతే బ్రతకనురా. మీకు ఎప్పుడు వెళ్ళిపోవాలనుకుంటే అప్పుడు వెళ్ళిపొండి."

"అట్టాగయితే సమించండి. ఈడనే ఉంటాం."

"క్షమాపణలెందుకురా, మీరు నలుగురూ రక్తసంబంధీకులయ్యారు. నాకో మాటివ్వండి అదే చాలు..."

"అడగండి బాబూ, ఇదిగో సేతిలో సెయ్యేసి సెప్పుండాము... ఒరేయ్ నలుగురూ ఎయ్యండ్రా. అగ్గిలోకి దూకమంటారా? సంద్రం తల్లిలో కలసిపొమ్మంటారా? సెప్పండి... బేగి సెప్పండి..."

"అదేం కాదురా... నేను చచ్చిపోయాక నా ఆత్మ తృప్తిగా ఉండాలంటే నా అంత్యక్రియలు మీరు నలుగురే పూర్తిచెయ్యాలి. ఇదిగో చేతిలో చెయ్యేసి అలాగని మాటిచ్చేసారు..."

"... బాబూ..."

రత్తయ్య, పైడిరాజు, సత్యం, రాములు... గుండె పగిలిపోతుంది అన్నంత గట్టిగా ఏడ్చేసారు.

హరిహర మహాదేవయ్య వాళ్ళని కన్న బిడ్డలుగా భావించి గుండెలకు హత్తుకున్నాడు.

★★★

ఎండ చాలా ఎక్కువగా ఉంది. తాతయ్యశాస్త్రి గొడుగు వేసుకొని రద్దీగా ఉన్న మార్కెట్ సెంటర్‌లోంచి వెళ్తున్నాడు. ఆయన్ని దాటుకు వెళ్ళిపోయిన టాటాసుమో సడన్ బ్రేక్‌తో ఆగిపోయింది. తనకోసం ఆ టాటాసుమో ఆగిందని గ్రహించి తనూ ఆగిపోయాడు తాతయ్యశాస్త్రి.

"నమస్తే తాతయ్యశాస్త్రిగారూ, నేను గుర్తున్నానా?"

"బాగా గుర్తు, నిన్ను, నీ తమ్ముడిని... మీ చెల్లెళ్ళిద్దర్నీ... నేనే కాదు, మన వూరి వారెవరూ మరచిపోలేరు బాబూ! మీ అందరి పెళ్ళిళ్ళూ చేయించింది నేనే కదా... నువ్వు చెల్లూరు కృష్ణమూర్తివి.

"కారెక్కండి, ఇంటి దగ్గర మాట్లాడుకుందాం."

"వద్దు బాబూ, నా పనులు ముగించుకొని వస్తాను. నీ అడ్రసు ఇస్తే చాలు."

"ఇంటి దగ్గర ఫంక్షన్. తమ్ముడు, చెల్లెళ్ళూ... బావలూ అందరూ అక్కడే ఉన్నారు. ఈ అడ్రసుకు రండి. చూస్తూ ఉంటాం."

రాత్రి 8 గంటలు... సిటీ బస్ మిదవచ్చి రాజుగారి పాన్ షాప్ సెంటర్‌లో దిగి కృష్ణమూర్తి ఇల్లు చేరాడు తాతయ్యశాస్త్రి.

లక్షల విలువైన భవనం అది! అరగంట క్రితమే పెద్ద ఫంక్షన్ జరిగి ముగిసిన హడావుడి. షామియానాలు, ఫైబర్ ఛైర్స్, కలర్‌ఫుల్ డిజిటల్ సీరియల్ బల్బ్‌సెట్స్, డెకరేషన్ ఐటమ్సు, స్ప్రేయింగ్ సెంటెడ్ మెషీన్స్... ఇంద్ర భవనాన్ని తలపిస్తున్న ఆ ప్రదేశం నిర్మానుష్యంగా ఉంది! కృష్ణమూర్తి మాత్రం లోపల రాజస్థాన్ వాలు కుర్చీలో హుందాగా కూర్చొని తాతయ్యశాస్త్రి రాకను గమనించి సైగచేసి కూర్చోమని కుర్చీ చూపించాడు.

"అట్టాగయితే సమించండి. ఈడనే ఉంటాం."
"క్షమాపణలెందుకురా, మీరు నలుగురూ రక్తసంబంధీకులయ్యారు. నాకో మాటివ్వండి అదే చాలు..."
"అడగండి బాబూ, ఇదిగో సేతిలో సెయ్యేసి సెప్పుండాము... ఒరేయ్ నలుగురూ ఎయ్యండ్రా. అగ్గిలోకి దూకమంటారా? సంద్రం తల్లిలో కలసిపొమ్మంటారా? సెప్పండి... బేగి సెప్పండి..."

"ఎంత సాధించానో చూసారా శాస్త్రిగారూ, ఆఫ్ట్రాల్ ఆ ముష్టి ఇళ్ళు మాకు చెందకుండా మా నాన్న పెద్ద డ్రామా కట్టినంత మాత్రాన మేం అందరం అడుక్కు తినిపోతాం అనుకుంటున్నాడా?? మేమే గెలిచామని చెప్పండి... చూడండి ఈ వైభోగం... మమ్మల్నందరినీ దూరం చేసుకొని ఈ వయసులో ఆయన సాధించేదేమిటి? లాభ పడిందేమిటి?..." వికటంగా నవ్వుతూ... మధ్యమధ్యలో బ్రాందీ తాగుతూ, సిగరెట్ పీల్చుతూ మత్తుగా మాట్లాడాడు కృష్ణమూర్తి.

"బైట తెలుసుకున్నాను నాయనా... నీ భార్య తెగతెంపులు చేసుకుందట. ఎవరో కోటీశ్వరుడ్ని ఉంచుకుందట..." ఈరోజు 7.30కి మీ అమ్మాయికి పెళ్ళి సుముహూర్తమట! బాగా జరిగిందా. 8 గంటలకు ఇక్కడ పక్షి కూడా లేదేమిటి? చివరికి నీ తమ్ముడూ... చెల్లెళ్ళు... పనిమనుషులు కూడా లేరే."

-"పాల రాతి భవనాలు కాదు బాబూ, పాల మీగడ మనసులాంటి పెద్దలు ఎవరోకరు అందులో ఉండాలి. అదే నువ్వు కోల్పోయావు. నీకు లక్షల రూపాయల రాజమహల్ ఉంది, అందులో నీ తండ్రి కూడా ఉన్నట్లయితే కోటాను కోట్ల విలువ నీకు పెరిగుండేది."

-"ఈ పాల రాతి భవనాన్ని చూసి మురిసిపోతున్నావు. ఇప్పుడే కనుక ఇక్కడ నీ తండ్రి ఉన్నట్టయితే పెళ్ళి ఇల్లు 2రోజుల వరకు లక్ష్మీకళతో కళకళ లాడుతుండేది. అసలు నీ భార్యే నీకు దూరమయ్యేది కాదు." చేతి సంచి, గొడుగు సర్దుకుంటూ పైకి లేచాడు తాతయ్యశాస్త్రి.

-"మీ నాన్న ఎలా ఉన్నాడని నువ్వడక్కపోయినా చెప్పి వెళ్ళటం నా ధర్మం."

"కూర్చోండి, ఏదైనా తిని, డ్రింక్ తాగి..."

"నీ రూమ్‌లో చుట్టూ వందలాది విస్కీ బుడ్లు, గోడలకు నగ్న సుందరీమణుల రూపాలు, నువ్వు తుపాకి పట్టుకొని అమాయకపు లేడి కూనను వేటాడుతున్న ఆ భయంకరమైన భారీ ఆయిల్ పెయింటింగ్ సీనరీ... ఈ చేతిలో ఫారిన్ బ్రాందీ... మరో చేతిలో అమెరికన్ డైమండ్ సిగరెట్...! ఈ వాతావరణంలో నేను ఎక్కువ సేపు ఉండలేను. నేను చదువుకున్న పవిత్ర గ్రంథాలన్నీ మరచిపోయేటట్టున్నాను."

-"కృష్ణమూర్తీ నీ తాతగారు చనిపోయాక ఇప్పటివరకు '9 సంవత్సరాలు' మీలో ఎవరైనా తన దగ్గరకు వస్తారేమోనని మీ నాన్న రోజూ వేయికళ్ళతో ఎదురుచూసేవారు. ఆయనుంటున్న ఇల్లు ఈరోజు 20 లక్షలు విలువ చేస్తుంది. మీరనుకుంటున్నట్టు ఆ ఇల్లు ఇన్నేళ్ళూ ఎవరికీ ఇవ్వలేదు. మీ అందరి గురించే ఉంచారు. చివరకు 6 నెలల క్రితం... అబ్బాయి కాపుగారితోపాటు, మిగిలిన ఊరి పెద్దలతో సంప్రదించి వృద్ధాశ్రమానికి విరాళంగా రాసేసారు. కేవలం దాని మీద వడ్డీతో ఆ వృద్ధాశ్రమంలో ఆయనతోపాటు ఈరోజు 100 మంది బ్రతుకుతున్నారు... ఆనందమయమైన వాతావరణంలో! అదో ప్రశాంత వాతావరణం, అదో మహదానంద సామ్రాజ్యం! స్వర్గాన్ని మించిన సుమనోహర వాతావరణం! వాళ్ళందరూ మీ నాన్నగార్ని కొడుకులు, కోడళ్ళు... అల్లుళ్ళు, కూతుళ్ళుగా అలరిస్తున్నారు. ఆ మధుర స్మృతులు దూరంకాకుండా మీ నాన్నగారు తనకు నిండు నూరేళ్ళు ఆయుష్షు ఇమ్మని దేవుడిని ప్రార్థిస్తున్నారు ప్రతిరోజూ! రోజురోజుకు ఆ వాతావరణంలో ఆయన ఆయుష్షు పెరుగుతుంది... మరి నీకు...?

కృష్ణమూర్తీ, 'జీవితం బంగారుపాత్ర... గట్టెక్కేసాం' అనుకుంటున్నావేమో. ఎవరి జీవితమైనా మట్టికుండే... అది గ్రహించు, దాన్ని చేజార్చి పగులకొట్టుకోకూడదు.

ఈరోజు ఆయన చనిపోతే ఆయనకోసం వందలాది జనం ఏడుస్తారు. ఆయన అంత్యక్రియలు చేయడానికి అనాధవృద్ధులు నేనంటే నేనని పోటీ పడతారు. ఇప్పుడు నీకు గుండెపోటు వస్తే నిన్ను హాస్పటల్‌కి తీసుకువెళ్ళడానికి నీ ఇంట పనిమనిషి కూడా లేదిక్కడ! ఎవరు గెలిచారో ఒక్కసారి బాగా ఆలోచించుకో.

"హరిహర మహాదేవయ్య తన దగ్గరున్న వంద రూపాయల్లో 99 రూపాయలు మీ అందరి గురించీ ఖర్చుపెట్టారు. ఆ మిగిలిన 'ఒక్క రూపాయి కూడా' లాక్కుందామని మీరు చూసారు. ఆ రూపాయి మీకు ఇవ్వకుండా ఏ వ్యాపారంలో పెడితే తన జీవితం పునీతం అవుతుందో అది చేసారు ఒకప్పటి మీనాన్న హరిహర మహాదేవయ్య!

వృద్ధులు వృద్ధాప్యం మీదపడినా భయపడకుండా ఉండడానికి మీ తాత 'పునాది'వేసాడు. ఆయన కొడుకు ఒకప్పటి మీ నాన్న దానిపై అందమైన 'బాట' వేసారు. ఇప్పుడు, అప్పుడు వేసిన ఆ విత్తనాలు మహావృక్షాలై, ఆలోచనా తరంగాలై దాని ఫలితాలు తర్వాత తరం వృద్ధులు అనుభవిస్తారు. మీ పెద్దలబాటలో మిగిలిన 'ఆస్తిపరులైన' వృద్ధులందరూ నడిస్తే... శ్రీకృష్ణదేవరాయలు నాటి 'ఆ కాలం' చాలా దగ్గర్లోనే వచ్చేస్తుంది!!

70 ఏళ్ళ వయసులో అంబారీ మీద ఊరేగుతున్న ఆనందంలో హరిహర మహాదేవయ్యగారున్నారు. 45 ఏళ్ళ వయసులో తలలో పేనులాంటి బ్రతుకు నువ్వు బ్రతుకుతున్నావు! ఆయన స్థాపించిన వృద్ధాశ్రమంలో చివరికి నీ బ్రతుకే తెల్లవారుతుందేమో... ఏమో!!"

కృష్ణమూర్తి కర్ణభేరి ఫారిన్ మత్తుమందుతో మొద్దుబారిపోయి చాలా సేపయింది.

తాతయ్యశాస్త్రి వెనుతిరిగి కండువా సరిచేసుకుంటూ సింహద్వారం దాటి బైటకొస్తున్నాడు.

ప్రహరీ గోడల మీద అందంగా అలంకరించబడిన మరుగుజ్జు మొక్కలు ఆయనను చూసి... సిగ్గుపడుతున్నట్టు ఇంకా ఇంకా కుంచించుకుపోతున్నట్టున్నాయి!

గేటు దాటి రోడ్డెక్కిన తాతయ్యశాస్త్రికి ఈ భూప్రపంచం మీద మొట్టమొదటి పాదం పెట్టిన అనుభూతి కలిగింది!!!

★